

స్పోర్ట్స్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

# అడగకుండానే వరాలు ఇస్తున్న సీఎం

గోదావరిఖని/జ్యోతినగర్/కోల్‌సిటీ, అక్టోబర్ 5: రాష్ట్ర ప్రజలకు అడగకుండానే వరాలు ఇచ్చే దేవుడు సీఎం కేసీఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 60మంది దివ్యాంగులకు ఎమ్మెల్యే బ్యాటరీ ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. నగరపాలక సంస్థ పరిధి 5, 6 డివిజన్లలో రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే చందర్ భూమిపూజ చేశారు. పట్టణంలోని లక్ష్మీ ఫంక్షన్ హాల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాల స్పోర్ట్స్ కిట్లను ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు,జడ్పీటీసీ ఆముల నారాయణ, కార్పొరేటర్లు బాల రాజ్‌కుమార్, కల్వచెర్ల కృష్ణవేణి, సర్పంచ్‌లు ధరిణి రాజేశ్, ధర్మాజీ కృష్ణ, మల్లెత్తుల శ్రీనివాస్, మెరుగు పోశం, తుంగపిండి సతీశ్, స్వరూపరాని, నాయకులు ఇంజపురి నవీన్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మేడ సదయ్య, హఫీజ్, పిల్లి రమేశ్, రాజమణి, జీనత్, సంతోష్ రెడ్డి కాల్వ శ్రీనివాస్, విజయ్, జ్యోతి, త్రివేణి, అధికారులు మనోహర్‌రెడ్డి, శ్రీనివాస రావు, కొమ్మరాజుల శ్రీనివాస్ ఉన్నారు.

**యువకున్ని సన్మానించిన ఎమ్మెల్యే**

పాలకుర్తి, అక్టోబర్ 5: బసంత్‌నగర్‌కు చెందిన సార్ల రమేశ కానిస్టేబుల్‌గా ఎంపిక కాగా, ఎమ్మెల్యే కోరుకంటిచందర్ అతడిని సన్మానించారు. ఎమ్మెల్యే కోరుకంటిచందర్ అనుచరుడైన సార్ల రమేష్ స్వయంకృషితో కానిస్టేబుల్‌గా ఎన్నికైన సందర్భంగా అతడిని అభినందించారు.

# కానిస్టేబుళ్లుగా గ్రామీణ ప్రాంతాల యువకులు

పాలకుర్తి, అక్టోబర్5: తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ రాతపరీక్ష ఫలితాల్లో గ్రామీణ ప్రాంతాల యువకులు సత్తా చాటారు. మండలంలోని పలు గ్రామాల నుంచి ఏడుగురు యువకులు కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. భామ్లనాయక్‌తండా నుంచి భరత్ , ఇస్లావత్‌శ్యామ్‌లాల్, ఇస్లావత్ సాగర్, బదావత్ రాజేష్ ఎంపికయ్యారు. ఒకే సారి గ్రామానికి చెందిన నలుగురు యువకులకు కానిస్టేబుల్ ఉద్యోగాలు రావడం చాలా సంతోషంగా ఉందని, గ్రామస్తులు, యువకుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తంచేశారు. కన్నాల గ్రామానికి చెందిన రెడ్డిరాజుల నరేశ్, గన్‌శ్యాందాస్‌నగర్ రమీజ్, బసంత్‌నగర్ నుంచి సార్ల రమేశ్ సైతం ఎంపికయ్యారు.

**16మంది ఎంపిక..**

మంథని రూరల్, అక్టోబర్ 16: పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్‌మెంట్‌లో మంథని మండలం నుంచి 16మంది ఎంపికైయ్యారు. కాకర్లపల్లి గ్రామాని చెందిన ఇసంపెల్లి శ్రీనివాస్, వేముల అనిల్, ఉప్పట్ల గ్రామానికి చెందిన కాసిపేట జీవన్, నాగేపల్లికి చెందిన బొమ్మ అనిల్, వెంకటాపూర్‌కు చెందిన తాళ్లపల్లి సుధీర్, స్వర్ణపల్లికి చెందిన ఎల్లవేన సౌజన్య, మంథనికి చెందిన బొలిశెట్టి లక్ష్మణ్, గాజుల అజయ్, ఎక్లాస్‌పూర్‌కు చెందిన గుడిమల్ల వికాస్, బొడ్డు నితిన్, చిన్న ఓదాలకు చెందిన చిప్పిరిశెట్టి విజయ్, గోపాల్‌పూర్‌కు చెందిన సుంకరి నరేష్, అయిలి సంతోష్‌లు, నగరంపల్లికి చెందిన గొట్టె శ్రీకాంత్, తోటగోపయ్యపల్లికి చెందిన కననేన అన్వేష్, కన్నాలకు చెందిన కొండ సందీప్‌లు కానిస్టేబుల్ ఉద్యోగాలకు సెలక్ట్ అయ్యారు. వీరి కానిస్టేబుల్ కొలువులు సాధించడం పట్ల తల్లిదండ్రులు, స్నేహితులు, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు.

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 5: మండలంలోని నీరుకుళ్ల గ్రామానికి చెందిన తాండ్ర శరత్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. కష్టపడినందుకు ఫలితం దక్కిందని తల్లిదండ్రులు తాండ్ర లక్ష్మి-కనుకయ్య సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# సబ్బండ వర్గాలను సముచిత స్థానం



ట్రైసైకిళ్లు అందజేస్తున్న ఎంపీబోర్లకుంట వెంకటేశ్ నేత

**ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేత**

మంథని, అక్టోబర్ 5: సబ్బండ వర్గాల ప్రజలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సముచిత స్థానం కల్పిస్తున్నారని పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేశ్ నేత అన్నారు. మంథని ఎంపీడీవో కార్యాలయంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్లను, కేసీఆర్ క్రీడా కిట్లు, ఎంపీడీవో కార్యాలయంలో షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవంలో ఎంపీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎంకేసీఆర్ పాలన సాగిస్తున్నారని చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్, ఎంపీపీ కొండ శంకర్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సర్పంచ్ కనవేన శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో రమేశ్; పలువురు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కుట్రలకు కాలం చెల్లిందిక..

- బహుజనులు రాజకీయంగా చైతన్యవంతులు కావాలి
- ప్రజా ఆశీర్వాద యాత్రలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు



కమాన్‌పూర్ : పాదయాత్రలో కోలాటాలతో స్వాగతం పలుకుతున్న మహిళలు

కమాన్‌పూర్, అక్టోబర్ 5: మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ అరాచకాలు, కుట్రలకు ఇక కాలం చెల్లిందని, ప్రజలు ఏ రకంగా మోసపోతున్నారో అవగాహన కల్పించేందుకే ఈ ఆశీర్వాద యాత్ర చేపట్టానని మంథని అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు అన్నారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరాహ స్వామి క్షేత్రంలో గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి యాత్ర ప్రారంభించారు. ఇక్కడ నుంచి జూలపల్లిలో శ్రీరామ నగర్ నుంచి ఆదర్శ నగర్ వరకు ప్రజా ఆశీర్వాద యాత్ర కొనసాగింది. అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ విజయ తిలకం దిద్దారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మంథని నియోజక వర్గంలో ఏ రాజకీయ నాయకుడుఎదిగినా సమాధి చేయడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందన్నారు. అబద్దాలతో గెలిచి అమెరికాలో ఆస్తులు సంపాదించుకునే వారికి ఇకనైనా చరమగీతం పాడాలని కోరారు. ఈ యాత్రలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, ఎంపీపీ రాచకొండ లక్ష్మి రవి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్, జూలపల్లి సర్పంచ్ బొల్లపల్లి శంకర్, ఉపసర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, ఎంపీటీసీలు వినోద, కోలేటి చంద్రశేఖర్, వెంకటస్వామి, ఇంతియాజ్, నాయకులు ఇనగంటి రామారావు, బాద్రపు మల్లేశ్, తాటికొండ శంకర్, గడప కృష్ణమూర్తి, మేకల సంపత్, వినోద్, సంతోష్ రెడ్డి, అనిల్ గౌడ్, అంజి, రాజసాగర్, రాంమ్మూర్తి, సాన సురేశ్ తదితరులున్నారు.

యైటింక్లయిన్ కాలనీ, అక్టోబర్ 5 : రామగిరి మండలం వెంకట్రావుపల్లి, సింగిరెడ్డిపల్లి, చందనాపూర్‌లో పుట్ట మధు పాద యాత్రకు కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఓడినా ముఖ్యమంత్రి జడ్పీ చైర్మన్ అవకాశం ఇచ్చారని గుర్తు చేశారు. చైర్మన్‌గా నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ అర్హత కలిగిన వారికి ప్రజా సంక్షేమ పథకాలు అందించానని చెప్పారు. ఎ ఆయన వెంట కమాన్‌పూర్ మండల పిన్నింటి కిషన్ రెడ్డి, భాస్కర్‌రావు, దాసరి రాయలింగు, రవీందర్, జడ్పీటీసీ కుమార్‌యాదవ్, గంట వెంకటరమణారెడ్డి,బుర్ర ముత్యాలుగౌడ్, బూడిద సమ్మయ్య, బూడిద ఓదేలు, కోంఢ్ర స్టాలిన్ గౌడ్, కండెం సురేష్, పాశం శ్రీనివాస్, జక్కుల దామోదర్‌రావు, నాచగోని దశరథమ్ గౌడ్, ఎరవెల్లి గోపాల్ రావు, పరకాల ప్రశాంత్ గౌడ్, ముస్కుల అనిల్ రెడ్డి, గూడాల నర్సయ్య, తాళ్ల నరేందర్, మేరీ, ఆర్‌బీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

**గుంజపడుగు కేంద్రంగా మండల ఏర్పాటుకు కృషి**

మంథని/మంథని రూరల్, అక్టోబర్ 05: గుంజపడుగు, చుట్టు పక్కల గ్రామాల ప్రజల చీరకాల కోరిక అయిన గుంజపడుగు కేంద్రంగా ప్రత్యేక మండలాన్ని ఏర్పాటు చేయడానికి ప్రత్యేక కృషి చేస్తానని, ఇప్పటికే ఆ దిశగా అడుగులు వేయడంలో భాగంగా ప్రతిపాదనలు అందజేసినట్లు జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా మంథని మండలంలోని దుబ్బపల్లి లో పాదయాత్రను ప్రారంభించి మంథని వరకు కొనసాగించారు. దుబ్బపల్లి, చిల్లపల్లి, సిరిపురం క్రాస్, గుంజపడుగు, నాగారం, మల్లేపల్లి, విలోచవరం క్రాస్ రోడ్లు, మంథని పట్టణం ఆయనకు మహిళలు, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. మంథని పట్టణంలోని పోచమ్మవాడ వద్ద పెద్ద ఎత్తున ప్రజలు మంథని మున్సిపల్ చైర్ పర్సన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు పోతారం గోదావరి ఒడ్డును ప్రత్యేక లిఫ్టు ఇరిగేషన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. దీని కోసం ప్రణాళిక ఏర్పాటు చేసి అధికారులు పనులలో నిమగ్నం అయ్యారన్నారు. ఇప్పటికే ఈ ఫైల్‌ను సీఎం కేసీఆర్‌కు అందించడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ శుభవార్తను కూడా మీకు అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఎర్రవెల్లి నరేశ్ రావు, దండె ప్రసాద్, కుంట రాజయ్య, ఎరుకల తిరుపతమ్మ, బండ రవి, జాగిరి స్వప్న సదానందం, బడికెల నర్సయ్య, ఎంపీపీ కొండ శంకర్, జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంత రెడ్డి, ఎంపీటీసీ ఊదరి లక్ష్మి లచ్చయ్య, బడికెల బడికెల దేవమ్మ లింగయ్య, నాయకులు ఏగోళపు శంకర్ గౌడ్, ఆకుల కిరణ్, కండె రమేష్, ఆరెపెల్లి కుమార్, వీకే రవి, శ్రీపతి బానయ్య, ఎస్కే యాకుబ్, కుర్ర లింగయ్యలతో పాటు పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లింక్ కాల్వ నిర్మాణ పనుల్లో వేగం పెంచండి

ధర్మారం,అక్టోబర్ 5: నంది రిజర్వాయర్ నుంచి ధర్మారం శివారులోని ఎస్సారెస్పీ డీ 83/బి బ్రాంచ్ కాల్వకు అనుసంధానించటానికి నిర్మిస్తున్న లింక్ కాల్వ నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలని రామగుండం నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ నల్ల వెంకటేశ్వర్లు కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఎస్సారెస్పీ బ్రాంచ్ కాల్వ డి 83/బి చివరి ప్రాంతంలోని జగిత్యాల జిల్లా ఎండపల్లి, వెల్గటూర్ మండలాల సాగు భూముల స్థిరీకరణ చేసి సాగునీటిని అందించేందుకు గాను ఈ కాల్వను 2.02 కిలో మీటర్ల దూరంతో రూ.12.14 కోట్ల నిధులతో నిర్మిస్తున్నారు. నీటి విడుదలకు సన్నాహాలు చేయాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ సంకల్పించిన నేపథ్యంలో ఆ శాఖ ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు ఆ శాఖ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. రిజర్వాయర్ వద్ద నీటిని విడుదల చేసే ప్రధాన హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం పనులు, కాల్వ పొడవున జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. నంది రిజర్వాయర్ నుంచి నీటిని సరఫరా చేసే హెడ్ రెగ్యులేటర్ పనులు పూర్తయిన నేపథ్యంలో వారం లేదా పది రోజుల్లో వానా కాలం పంటలకు నీటిని విడుదల చేయటానికి సర్వం సిద్దం చేయాలని ఈఎన్‌సీ వెంకటేశ్వర్లు సూచించారు. కాల్వలో నీటి సరఫరాకు ఎలాంటి ఆటంకం లేకుండా పూర్తి చేసి సిద్ధం చేయాలని , పనులను ఇంజినీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈఎన్‌సీ వెంట ఆ శాఖ ఈఈ జీ ప్రసాద్, డీఈఈ వై.కుమార్, ఏఈఈ కె.నరేష్ తదితరులు ఉన్నారు.

# సింగరేణిలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి

రామగిరి, అక్టోబర్ 5: బొగ్గు ఉత్పత్తి రంగంలో అగ్రగామిగా ఉన్న సింగరేణి ఇక గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి దిశగా అడుగులు వేస్తుంది. పర్యావరణ హిత కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతుంది. సింగరేణి నిర్వహణలో ఉన్న ప్రస్తుత హైడ్రోజన్ ప్లాంట్‌ను గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌గా మార్చడంతోపాటు స్వీయ నిర్వహణలో రామగుండం రీజీయన్ ఒక గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించి నివేదికలు సమర్పించాలని సీఎండీ శ్రీధర్ విద్యుత్ విభాగం అధికారులను ఆదేవించారు. ప్రతి పరిశ్రమ పర్యావరణ స్పృహతో ఉత్పత్తులు సాధించేందుకు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఇప్పటికి 224 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను పర్యావరణ హితంగా నిర్వహిస్తున్న సింగరేణి పర్యావరణ హిత హైడ్రోజన్‌ను కూడా ఉత్పత్తి చేయాలని సూచించారు. 1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర వినియోగానికి అవసరమైన హైడ్రోజన్‌ను ఇకపై సోలార్ విద్యుత్‌ను వినియోగిస్తూ ఉత్పత్తి చేయాలని అందుకు అవసరమైన ఏర్పాట్లను ఈ ప్లాంటులో తక్షణమే చేపట్టాలని ఆదేశించారు. అలాగే మరో గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలన్నారు. సింగరేణి థర్మల్ కేంద్రం ప్రాంగణంలోనే ప్రస్తుతం 10 మెగావాట్ల సోలార్ విద్యుత్ కేంద్రం, 5 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్లు ఉన్నాయి. అక్కడి నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను హైడ్రోజన్ ప్లాంట్‌కు వినియోగించుకునేందుకు పూర్తి అవకాశం ఉంది. రామగుండం -3 డివిజన్‌లో సింగరేణి సోలార్ ప్లాంట్లు గల ఈ ప్రాంతంలో ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రీన్ హైడ్రోజన్ ప్లాంటును సింగరేణి ఏర్పాటు చేస్తే ఈ హైడ్రోజన్ వాయువును సింగరేణితోపాటు సమీపంలోని ఎరువుల కర్మాగారాలకు ఇతర కర్మాగారాలు కూడా విక్రయించే అవకాశం ఉంది. లాభాల కన్నా ఒక మంచి పర్యావరణ హిత చర్యగా ఈ ప్రాజెక్టును చేపట్టాలని కంపెనీ భావిస్తుంది.

**సోలార్ విద్యుత్ ఉత్పత్తి ద్వారా రూ.108 కోట్లు ఆదా**

ఈ ఆర్థిక సంవత్సరంలో తొలి ఆరు నెలల కాలంలో సింగరేణి వ్యాప్తంగా ఉన్న సోలార్ ప్లాంట్ల ద్వారా 170 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యింది. సింగరేణి తెలంగాణ ట్రాన్స్‌కోకు చెల్లించే విద్యుత్ బిల్లులో 108 కోట్లు ఆదా చేసుకోగలిగింది. ఇంకా నిర్మాణంలో ఉన్న 76 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను డిసెంబర్ నాటికల్లా పూర్తి చేయాలని సీఎండీ ఆదేశించారు.